# విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేది.20.11.2018.**

## ఇంటి దొంగతనానికి పాల్పడిన పాత నేరస్థుడు అరెస్ట్

***అతని వద్ద నుండి రూ.2.50 లక్షలు విలువ చేసే 11 కాసుల బంగారం మరియు నగదు స్వాధీనం***

ఈ మధ్య కాలంలో నగరంలో జరుగుతున్న దొంగతనాలపై ప్రత్యేక దృష్టిసారించిన నగర పోలీస్ కమీషనర్ శ్రీ సి.హెచ్.ద్వారకా తిరుమలరావు ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు క్రైమ్ డిసిపి శ్రీమతి బి.రాజకుమారి ఐపిఎస్ మరియు లా & ఆర్డర్ డిసిపి జోన్-2 శ్రీ సి.హెచ్.వెంకటప్పల నాయుడు ఐపిఎస్ గార్ల పర్యవేక్షణలోనార్త్‌జోన్ ఏసిపి శ్రీమతి శ్రావణి గారి ఆదేశాల మేరకు దొంగతనాల నియంత్రణ నిమిత్తం పోలీసు గస్తీని ముమ్మరం చేయడంతో పాటు పాత నేరస్థులు, జైలు నుండి విడుదలైన నేరస్థులు, అనుమానాస్పద వ్యక్తులు మరియు పగలు మరియు రాత్రి సమయాల్లో దొంగతనాలకు పాల్పడే నేరస్థులపై నిఘా ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ నేపథ్యంలో ది.19.11.2018న నున్న క్రైమ్ పోలీసులకు అందిన సమాచారం మేరకు విజయవాడ, పైపుల రోడ్డు, వెంకటేశ్వరా ఫైనాన్స్ ఆఫీసు సమీపంలో అనుమానాస్పదంగా తిరుగుతున్న పాత నేరస్థుడిని అదుపులోకి తీసుకుని విచారించడం జరిగింది. విచారణలో నిందితుడు రాత్రి సమయంలో నున్న పోలీస్‌స్టేషన్ పరిధిలో దొంగతనానికి పాల్పడినట్లు వెల్లడి కావడంతో అతన్ని అరెస్ట్ చేసి, అతని వద్ద నుండి సుమారు రూ.2,50,000/-ల విలువ చేసే 11 కాసుల బంగారం మరియు నగదును స్వాధీనం చేసుకోవడం జరిగింది.

విచారణలో...విజయవాడ, పాయకాపురం, న్యూ రాజీవ్ నగర్‌కు చెందిన కళ్ళేపల్లి ప్రకాష్(26) పాత నేరస్థుడు. ఇతనిపై విజయవాడ నగరంలో వివిధ పోలీస్‌స్టేషన్‌లలో క్రైమ్ కేసులు నమోదు కాగా ఆయా కేసులలో అతనిని అరెస్టు చేసి జైలుకు పంపడం జరిగింది. ఇతనిపై నున్న పోలీస్‌స్టేషన్‌లో సస్పెక్ట్ షీటు కూడా కలదు. నిందితుడు జైలు నుండి బయటకు వచ్చిన తరువాత తన నేర ప్రవృత్తినిమానక తనకు ఉన్నటువంటి చెడు వ్యసనాలకు వాటిని తీర్చుకొను నిమిత్తం తేలికగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశ్యంతో మరలా దొంగతనాలకు పాల్పడటం జరిగింది. ఈ నేపథ్యంలో ది.15.11.2018వ తేది రాత్రి సమయంలో నున్న పోలీస్‌స్టేషన్ పరిధిలో పాయకాపురం, న్యూరాజీవ్ నగర్‌లోని ఒక ఇంటి తలుపులు తెరచి ఉండటం గమనించి ఇంటిలోకి ప్రవేశించి ఇంటిలోని వారు నిద్రపోవుచుండగా ఎవరికీ అనుమానం రాకుండా ఇంటిలోని బీరువాను తెరచి అందులోని బంగారం మరియు నగదును దొంగిలించడం జరిగింది.

జరిగిన దొంగతనంపై బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తులో భాగంగా పై నిందితుడిని ది.19.11.2018న అరెస్ట్ చేసి అతని వద్ద నుండి సుమారు రూ.2,50,000/-ల విలువ చేసే 11 కాసుల బంగారం స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఈ కేసు దర్యాప్తులో చురుగ్గా వ్యవహరించి నిందితుడిని గుర్తించి అతన్ని అరెస్ట్ చేయడంలో ప్రతిభ కనబరచిన నున్న పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎం.వి.దుర్గారావు, ఎస్.ఐ. శ్రీ జి.శ్రీనివాసరావు, హెడ్‌కానిస్టేబుల్ శ్రీ నాగేశ్వరరావు, పోలీస్ కానిస్టేబుళ్ళు శ్రీ ఇక్బాల్‌పాషా, శ్రీనివాసరావు, బాబు మరియు నారాయణలను పోలీసు ఉన్నతాధికారులు అభినందించడం జరిగింది.

--xx--